బుజ్జిరాజు



ఆనంద్ మేడమెట్లమీద ఆగిపోయి, అక్కవంక చూశాడు.

"ఔను—తప్పదు" అందామె.

"హ్హా—తప్పదు" అని గొణిగాడు అతను.

"అవును-తప్పడానికి వీల్లేదు—ఎందుకు తప్పాలి? ఏవిటాభయం నీకు?" అందామె దగ్గరగావున్న బల్ల గుద్దుతూ.

ఆనంద్ బుర్రగోక్కుని, మేడదిగి వచ్చాడు. అతనిముఖంలో కరుణరసం ఉట్టిపడింది.

"అక్కా, ప్లీజ్ —నాకు బొత్తిగా భయం. పైగా—వచ్చేవాళ్ళందరూ కొత్త. నాకు నాలిక దురుసు ఎక్కువ. ఎందుకిలా ఏడిపిస్తావ్—ఏదో—నాలుగురోజులుండి, పోదామనివస్తే—అందుకనే —నాలుగేళ్ళనుంచీ, రాలేదు నేను—" అన్నాడు.

ఆమెలో, కరుణరసం ఉప్పొంగలేదు. చప్పగా నవ్వేసింది. "ఆహా! భయంట. దురుసుట. బొత్తిగాట ఏవిటేవిటో మాట్లాడుతున్నాడయ్యా—ఒరేయ్! నీ చేష్టలన్నీ నాకు తెలీవనుకోక, కాలేజీలో చదివేరోజుల్లో నీ అల్లరులూ, గోలా, ఆడపిల్లల......

"......చార్చాలు" అన్నా డతను అడ్డొస్తూ.

"చాలా, అయితే—పైకెళ్ళి—బుద్ధిగా ముస్తాబయి మరీరా" అందామె.

"మరదే వద్దన్నది—మీరు చక్కగా పార్టీ చేసుకోండి, నే నల్లల్లా తిరిగొస్తాను—ఏం?"

"వీల్లేదురా— నీ కీ పార్టీ యిష్టంలేదనీ, మీ బావగారు ప్రొఫెసరు అవ్వడం నీ కిష్టంలేదని చెప్పు. మళ్ళీ అడగను" అందామె ఆఖరి అస్త్రాన్ని ప్రయోగిస్తూ.

ఆనంద్ చప్పబడ్డాడు.

"హా—హద్దీ-పైకెళ్ళి, ముస్తాబయి గమ్మునరా! అన్నట్టు ఆ పార్టీకి చాలామంది ఆడవాళ్ళు కూడా వస్తారు. వూ—వూ-తెమ్పులు—"అందామె తొందర చేస్తూ.

"మరే—మరే!" అంటూ ఆనంద్ మేడమీది





వెళ్ళి, మరో పావుగంటలో తిరిగివచ్చాడు.

అందామె అదిరిపడింది.

"ఏవయ్యింది" అన్నా డతను మిగిలిన రెండు మెట్లూ దూకేస్తూ.

"నా ముఖవయ్యింది—ఆ చొక్కా ఎక్కడిదిరా బాబూ" అంది నుదురుమీద తేలిగ్గా కొట్టుకుంటూ.

"వాట్—ఈ చొక్కావా—నాదే, మనసొంతం—మొన్ననే కొన్నాను—యింకా, రంగెన్నా వెలవలేదు—కావలిస్తే చూడు" అంటూ చొక్కా ఘనత చాటాడు.

"సర్వరెలే—ఆ చొక్కా, మీ వూరెళ్ళక తొడుక్కుని వూరేగుదుగాని గాని "పైకిరా" అంటూ ఆమె గబగబా మేడెక్కింది. ఆనంద్ అక్కను అనుసరించాడు. ఆమె తమ్ముని బట్టలు పెట్టెంతా వెతికి, "ప్చ్" అంది—గమ్మునలేచి, అలమరా తెరిచి, లోపల తగిలించుకున్న ఓ షర్టు తీసి యిస్తూ, "వూ—అలాగూ బావుంది—ఈ చొక్కా వేసుకో గమ్మున రా! నాకు బోలెడు పనుంది" అంటూ చొక్కా తమ్ముడి చేతులో పెట్టి వెళ్ళిపోయింది.

"చిత్తం—ఉత్తరువు" అంటూ ఆనంద్ పాత చొక్కా విప్పి, కొత్త చొక్కాలో చేతులూ, తలా దూర్చాడు. ఇంతలో శేఖర్ వచ్చాడు. వస్తూనే గమ్మున సిద్ధం అయిపోవాలనే ఉద్దేశ్యంతో చొక్కా విప్పబోయే ప్రయత్నంలో సగంవరకూ వచ్చి, ఆనంద్ని చూసి, "ఏవోయ్! ఏప్టి—అనుకున్నట్టే వచ్చావు—అందరూ కులాసావేనా" అన్నాడు చొక్కాలోంచి.

"ఆహా! మీ దయ" అంది అవతలి చొక్కా కిందకి దిగుతూ.

"కానియ్, కానియ్! ఆలస్యం మీ అక్కయ్య ఒప్పదు" అంది అవతలి చొక్కా సొంతంపైకిలేస్తూ.

"ఆ—అన్నట్టు—బావగారూ— మీ అనుమతి లేకుండా, మీ చొక్కా తొడుక్కున్నాను. ఏం చేస్తాం! మీ భార్యగారైన మా అక్కగారి ఆజ్ఞ—నా మేటిడు బట్టలూ నచ్చలేదు" అన్నాడానంద్. చొక్కా సొంతం తొడిగేసుకుని, తన తప్పేంలేదన్నట్టుగా.

శేఖర్ చిన్నగా నవ్వి, ఆనక ఫక్కున నవ్వాడు.

"బాగా చెప్పావ్—మగాడు గుట్టుగా వుండాలంటే, ఆ యింట్లో ఆడమాట చెల్లాల్సిందే—నా మటుకు నేను—మీ అక్కలా చెప్తే అలా వింటాను—అందాకా ఎందుకు—మొన్న వోరోజు—పొద్దున్న తొమ్మిదింపావుకి వో గీతగీసి, యిది దాటద్దండీ అంది—అంతే—ఆవేళ కాలేజీకి శలవుపెట్టి గీతవతల కూర్చున్నా" అన్నాడాయన తల దువ్వుకుంటూ.

"అవును—మంచిదే" అన్నాడు ఆనంద్.

"అన్నట్టు—ఏవేయ్! ఆనంద్ నీ పెళ్ళి గురించి మీ అక్కకి అట్టే శ్రద్ధలేకపోడం ఏవిటి? విన్నలా వదిలేసింది" అన్నాడు శేఖర్.

ఆనంద్ పగలబడి నవ్వేశాడు.

"ఏవండోయ్! బావగారూ! ఏ అమ్మాయినన్నా సిఫార్సుచెయ్యబోతున్నారెవిటి? మా అక్క వప్పుకోవాలి—ఆమాటకొస్తే—అందుకేనాకింకా పెళ్ళికాలేదు" అన్నాడు.

"బాగా చెప్పావు" అంటూ శేఖర్ డ్రస్సింగ్ పూర్తి చేసుకున్నాడు. ఇద్దరూ కలిసి మేడ దిగి

RATNAM'S N-OIL
(వైపూతకుమాత్రమే)

అంగనరములు బలహీనతి చెంది, చిన్న వైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)



ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ" 6 గజముల చేనేత చీరలధరలు ఆశ్చర్యకరంగా తగ్గింపబడినవి. 6 గజముల చీర రు8/- (అసలు ధర రు. 12) 2 చీరలు రు 15/- 3 చీరలు రు21/- పోస్టేజితో



సహా.3 చీరలుకొనువారికి సిల్కు బ్లౌస్ & క్రొత్త సంవత్సర డైరీ ఉచితము.

SATISH & CO (A' P. W.)
Jama Masjid, Delhi-6






కృష్ణా లేబరేటరీ బెజవాడ


# హృదయాంతరంగంలో

కిందికి వచ్చేసరికి సుశీల—ఫలహారాలు, పానీయాలూ, పళ్ళు—తోటలోకి పట్టించుకు వెళుతోంది.

"ఎరుపుచొక్కా తొడుక్కున్న—నీ అసలు తమ్ముడెలా వున్నాడు?" అన్నాడు ఆనంద్ టుంచనుగా నిలబడుతూ. సుశీల అతనికేసి నిశితంగా చూసి, "బ్రహ్మాండం—ఎటొచ్చీ—ఆ బెల్టు కొంచెం పక్కకి జరుపు—ఆ వాగుడు మానేస్తే—మరీ బ్రహ్మాండం" అంది.

"హా సుశీలా— అన్నీ రెడీయేనా—" అన్నాడు శేఖర్ దగ్గరోఉన్న ప్లేటులో పదార్థం కొంత స్వాధీనపరుచుకుంటూ. సుశీల ప్లేటునూ, అతని చేతుల్లో పదార్థాన్నీ లాక్కుని, "ఆ—చెప్పేదేవిటీ—చేసేదేవిటి—అవతలవాళ్ళొచ్చే టయివయ్యింది—పదండి—గార్డెను మీకు తోచినట్టుందో లేదో చూద్దురుగాని" అంది.

"పదండి" అనుకుని, ముగ్గురూ గార్డెనులోకి వచ్చారు. చక్కనితోటలో క్రోటను మొక్కల మధ్య మధ్య—కుర్చీలూ—టేబుళ్ళూ వేశారు. పార్టీ సరంజామంతా ఒక చోట పెట్టారు. ప్రతి టేబులు మీదా తెల్లని యిస్త్రీ బట్టలువేశారు. తతంగం పూర్తయిన తర్వాత—సర్వర్లు వెళ్ళిపోయారు.

అది నవీనపద్ధతికన్నా, నవీనమైన పార్టీ—అతిథులకు మర్యాదకోసం ఒడ్డించేవారిని, ఇంటివారూ, అయినవారే, అందరి చుట్టూ తిరిగి, అన్నీ అందిచ్చాలని సుశీల సంకల్పం. ఆమె సంకల్పానికి, అతను బలం—తమ్ముడు చేదోడు.

శేఖర్—కుర్చీలనీ, టేబుళ్ళనీ, నిశితంగా చూసి, డిగ్రీలు సరిచేశాడు. కోణాలు సరిచూశాడు. మరో కోణంలో ఆనంద్‌ని చూశాడు. చప్పున ఓ అయిడియా వచ్చింది.

"ఏహోయ్ ఆనంద్—చక్కా—ఎంచక్కా పెళ్ళికొడుకులాగ ముస్తాబయ్యావు—ఇక్కడికి చాలామంది అందమైన ఆడపిల్లలు వస్తారుస్మీ—కొంపదీసి, ఎవరినన్నా ప్రేమించినా, లేక— ప్రేమింపజేసుకున్నా ప్రమాదం—మీ అక్క ప్లాను ఫొడైపోతుంది" అంటూ రివ్వున వచ్చి, ఆనంద్ భుజం తట్టాడు. వెనువెంట ఫక్కున నవ్వేశాడు.ఆనంద్ కూడా నవ్వేడు.

"ధ—నేను పెళ్ళాడబోయే అమ్మాయిని ముందు మా అక్క ప్రేమించాలి—ట. వెనక—ఆవిడగారు—నాకు చూపించి—ప్రేమించై—అని సలహాయిస్తుంది—నా అంతట నేను ప్రేమిస్తే—ప్—లాభంలేదు" అన్నాడు అక్కవైపు చూస్తూ.

"అవునవును—మావాడి పెళ్ళాం ముందర నాకు నచ్చాలి—అవును" అందామె తృప్తిగా.

"ఆ—నచ్చుతుందిగానీ—ఏర్పాట్లన్నీ అయినట్టేగా—ఐస్‌క్రీం—బాదంఫీర్—రెడియేనా — పనివాళ్ళుండకూడదన్నావ్—నాకేం అన్నీ నువ్వే చూసుకోవాలి' అన్నాడు శేఖర్—తనదేం లేనదన్నట్టు.

ఇంతలో బయట కారాగింది. ముగ్గురూ కలిసి గేటు దగ్గరకు వెళ్ళారు. కారులోపలకు వచ్చింది. కారులోంచి, వృద్ధదంపతులు దిగారు. "రండి—రండి" అంటూ భార్యాభర్తలు వారిని ఏక కంఠంతో ఆహ్వానించారు.

"మేమే మొదలనుకుంటాను" అంటూ ఆయన సందడిగా నవ్వేశాడు. శేఖర్ ఆనంద్‌ని ఆయనకూ, ఆయన్ని ఆనంద్‌కూ పరిచయం చేశాడు.

"హలాగో—బాగా పెద్దవాడివయ్యావోయ్" అన్నాడాయన—అతన్ని చిన్నప్పుడు చూడకపోయినా—పెద్దయిన విషయం తప్పుకాదనేభావంతో. అనేసి గొల్లున నవ్వేసి, "మేమిలా కూర్చుంటాం—మీ పనులు కానివ్వండి—అబ్బాయి—మీతో మాట్లాడుతూ వుంటాడు-" అన్నాడు. అబ్బాయి ఆనంద్ అదిరిపోయాడు. శేఖర్, సుశీలా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు. ఆనంద్, "ఇప్పుడే వస్తా" అంటూ వాళ్ళని వెంబడించి, "ఏం మాట్లాడను, నా ముఖం—అంతా కొత్త" అంటూ వణిగాడు. శేఖర్ నవ్వి, "ఆయనకి—లైబ్రరీలంటే తగని ప్రేమ—వాటిని గురించి మాట్లాడు" అన్నాడు.

"నయమే! యింకా—నేను లైబ్రరీనికాదు. లేపోతే నన్నూ ప్రేమించి పారేసివాడనవమాట" అనుకుంటూ, ఆనంద్—తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ప్రొఫెసరు రామనాథంగారి పక్కన కూర్చుంటూ, "నాకు—నామటుకు—నాకు, లైబ్రరీలంటే పిచ్చి అభిమానమండి"అనేశాడు. రామనాథంగారు బన్నులా ఉబ్బిపోయాడు.

"ఇసీ! అయినా—యిప్పుడా స్థితి ఏవుందోయ్. -ఆనాటి లైబ్రరీలు వేరు—యిప్పుడు ప్రతిదానికీ, డబ్బు చెల్లించాలి—డబ్బు కడితేగాని—తావు లేదు. పాతికలో యిరవైలూను. వచ్చే జీతం నూరు దాటరు......ఉదాహరణకి చూడు.....అసలు మన హిందూదేశం ఆర్థికంగా.....యింకా యిప్పుడిప్పుడు నయం ...ఉదాహరణకి చూడు.....

ఆనంద్ వినడం మానేసి, చాలా సేపయ్యింది. పొడిగా అక్కడక్కడమాత్రం వినబడుతూ వచ్చాయి. చివరి మాట విని, "చూశాను" అన్నాడు లయగా—అనేసి, చూశాడు—చూసి ఉలిక్కిపడ్డాడు. ఆనంద్ గాక, శేఖర్, సుశీలలు కూడా చూసి, ఎదురెళ్ళి—"యింతాలస్యమా—చూడు ఎంతసేపయ్యిందో — యింకా ముందొచ్చి—పనిలో సహాయం చేస్తావనుకున్నాను. రా—రా" అంటూ ఏక కంఠంతో 'ఆమెను' ఆహ్వానించారు.

"ఎవరీ మోహనాంగి" అనుకున్నాడు ఆనంద్.

మోహనాంగి, ఆకుపచ్చ అంచుకల, తెల్లక్రేప్ చీరా, పచ్చ వల్‌వెట్ రవికా ధరించింది. చక్కని, నల్లని, తాచుపాములాంటి జడ వయ్యారంగా వూగిస ఆడుతోంది.

"ఏం చెయ్యను—మా నాన్నగారు-యిప్పుడే వస్తానని—ఇప్పుడొచ్చారు—" అంటూ ఆమె తన పక్కనున్న తండ్రిగారిమీద కోపంతోసేసింది.

"అవును" అన్నారు తండ్రిగారు.

"ఆ—ఆ—రా అమ్మాయ్—నువ్వు లేక—ఈ గార్డెనంతా వెలవెలపోతోంది—" అంటూ రామనాథం గారు హాస్యం చేశారు.

"ఆమెను పరిచయంచేస్తే బావుణ్ణు" అంది ఆనంద్ మనస్సు—తాడెత్తున—ఎగురుతూ.

"ప్" అని నిస్పృహ చెందాడు.

శేఖర్ ఆనంద్ దగ్గిరకొచ్చి—"ఏవోయ్—ఈవిడ పేరు ఉష—మొన్ననే ఎమ్మెస్సీ పేసయి, డెమాన్

(ప్రే)క్షకురాలుగా చేరింది. నా శిష్యురాలు, మీ అక్కకి అప్తురాలూ—" అంటూ పరిచయంచేసి ఆనంద్‌ని కూడా ఆమెకు పరిచయం చేశాడు.

"నమస్తే! మీపేరు మీ అక్కగారిద్వారా విన్నాను కానీ, చూడ్డం యివాళదాకా పడలేదు" అందామె చేతులు రెండూ కలిపి.

"నమస్తే" అన్నాడు ఆనంద్—మూర్ఛపోయి లేచి—

పార్టీకి రావలసినవాళ్ళు వచ్చేలాగా— కబుర్లలోకి దిగారు. సుశీల, ఉష పక్కన కూర్చుని "మీ తమ్ముడు" అంటూ ప్రారంభించింది. ఆనంద్ ఓరగా ఆమెవేపు చూశాడు. అక్క చెపుతున్న ప్రతీ మాటనూ శ్రద్ధగా వింటూ, కిలకిలా, ఆరోగ్యంగా నవ్వుతూ ఊ కొడుతోంది.

"ఉష—ఆహా—ఎంచక్కని పేరు—బహుశా ఉషః కాలం—యింత నిర్మలంగా వుంటుందేమో" అనుకొని సూర్యోదయాన్ని—యిటీవల చూడనందుకు ఆనంద్ నొచ్చుకున్నాడు.

ఇంతలో—అయిన ఆలస్యానికి—క్షమార్పణలు చెప్పుకుంటూ, ఓ లారీడుమంది వచ్చారు. బిలబిలమంటూ, కిలకిలమంటూ,' పదపద'మంటూ—సందడి చేస్తూ—రెడీగావున్న కుర్చీల్లో కూర్చున్నారు. పార్టీ ప్రారంభమయ్యింది. చక్కని (రేడియో!) సంగీతం-తగుస్థాయిలో వినిపిస్తోంది. ఉష కూడా లేచి, అయినవారి తరపున వచ్చిన వారికి మర్యాదలు చెయ్యడానికి పూనుకుంది. ఆనంద్ ఉవ్వెత్తు ఉత్సాహంతో ప్లేట్లూ, కప్పులూ, గ్లాసులతో సంబరపడుతూ—వీరహారం చేశాడు. తింటూ, తింటూ, పార్టీ గొప్పదనాన్ని—ఆపేక్షనీ, పద్ధతినీ, శేఖర్-అదృష్టాన్నీ సుశీల నెమ్మదితనాన్నీ, ఆనంద్‌నీ—కలిపి మెచ్చుకున్నారు – వచ్చినవారు," "ఇంకా యిలాటి పార్టీలు కావాలన్నారు" తినమరిగినవారు.

సుశీలా, శేఖర్‌ల బలవంతంమీద, శ్రోతల, ఉత్సాహంతోసిపారెయ్యలేక, ఉష కమ్మని గొంతెత్తి (తల దించుకునే!) వో తియ్యని పాట పాడింది.

"హద్భుతం" అన్నారు చప్పట్లతో—శ్రోతలు.

"పావనం బాయ్ నా జన్మ" అనుకున్నాడు ఆనంద్, పాటతో కరిగి, తిరిగి, ఘనీభవిస్తూ. అంతలో గమ్మునలేచి, పరుగునవెళ్ళి, వో బాదంఫీర్ గ్లాసుతో—తిరిగొచ్చి — "పుచ్చుకోండి" అంటూ టేబులుమీద పెట్టాడు.

"థాంక్స్" అంటూ ఆమె పక్కనున్న తండ్రిగారు దాన్ని స్వాధీనపరుచుకుని, తాగడంలో నిమగ్నుడైపోయాడు.

ఆనంద్ నీళ్ళు కారిపోయాడు.

ఉష—నవ్వాపుకోలేక, ఫక్కుమంది

పార్టీ ముగిసింది. ప్రేవుమంటూ అందరూ తమ తమ అభినందనలు శేఖర్ దంపతులకు చెప్పి, "వస్తాం' అంటూ వెళ్ళిపోయారు.

"వస్తానండీ" అంది ఉష నమస్కారం పెడుతూ.

"రండి" అన్నాడు ఆనంద్—వెళ్ళడం యిష్టం లేక

"రావాలంటే వెళ్ళాలిగా" అందామె నవ్వుతూ.

"పాయింట్" అనుకున్నాడు ఆనంద్.

"రేపు రావాలిస్మీ"—అంది సుశీల.

"ఆహా" అంది ఉష. అనేసి, తండ్రితో వెళ్ళిపోయింది

* * *

పక్కమీద-ఆనంద్-తిరగా బోర్లా-పడ్డాడు. పడలేక-లేచాడు. లైటువేసి, "పక్కమీద ముళ్ళేమైనా వున్నాయో!" అని చూశాడు—లేవు......మరి......

"ఉష" అందతని మనస్సు.

"ఆహ్—ఆ పిల్లను ప్రేమించేశావు కదటే ఓమనసా" అనుకున్నాడు ఆనంద్.

"ఉష" అందతని మనస్సు.

"ఆహ్—ఎంత మంచిపేరు! ఎంత యిది!.... రేపు తెల్లారుతూనే లేచి, సూర్యోదయాన్నీ ఉషఃకాలాన్నీ—కలిపి చూడాలి. అని నిశ్చయించుకున్నాడు. త్వరగా నిద్రపోవాలి—అనుకుని—మంచంమీద పడుకుని, కళ్ళు మూసుకున్నాడు-ఉష రూపం అతని కళ్ళ ఎదురుగా నాట్యం చేసింది. కిలకిల నవ్వింది—

....ఆనంద్ ఉలిక్కిపడ్డాడు—మళ్ళీ ఆమె రూపం నవ్వింది—పక్కమీంచి లేచాడు. "ఔనా? నిజమా!"

జ్యోతిష్కుడు! "మీకు నల భయ్యేళ్లు వచ్చేవరకు సుఖం అనేది ఉండదు."

అతడు (ఆదుర్దాగా) : "ఆ తరువాత?"

జ్యోతిష్కుడు : "ఆతరువాత కష్టాలకు అలవాటు పడిపోతారు."

వి. రామమోహన్ (గుంటూరు)

అనుకున్నాడు—అవునో, కాదో తేలలేదు—ఆలోచిస్తూ నిద్రాదేవత వడిలోకి—బాధగా—జారిపోయాడు.

* * *

అనుకున్నట్టుగా—ఆనంద్ ఉషఃకాలం చూడనూ లేదు, చూడనందుకు విచారించనూలేదు. నీరసంగా వెళ్ళి, కాఫీ-టేబుల్ ముందు కూర్చున్నాడు

"ఏరా, అలా వున్నావ్" అంది సుశీల తమ్ముని వాలకం చూసి.

"ఏంలేదు" అన్నాడు ఆనంద్ కాఫీకప్పు తనవైపు లాక్కుంటూ.

"ఏం లేకపోవడం ఏమ్టి—ఆపిల్లను చూస్తూనే, మీవాడు లుంగ చుట్టుకుపోయాడు—నే నప్పుడే అనుమానించాను" అంటూ శేఖర్‌వచ్చిఊఆనంద్ భుజం తట్టి, "ఏవోయ్! అవునా అన్నాడునవ్వుతూ. సుశీలకూడా నవ్వి, "ఏరా —ఔనా" అంది. ఆనంద్ నవ్వలేదు—కుర్చీలోంచి లేచి, మౌనంగా మేడఎక్కి వెళ్ళిపోయాడు. శేఖర్ నొచ్చుకున్నాడు.

"సుశీ—ఏం? నే నన్నమాట లతనికి—కష్టం కలిగించాయంటావా?—ఏదో ఉషారుకోసం అన్నాను. తప్పుపట్టుకున్నాడేమోనంటావా"అన్నాడు బిక్కచచ్చి. సుశీల తల గోక్కుంది ఆమె కేమీ, తట్టలేదు.

"ఎబ్బెబ్బే—అదేంకాదండి!—రాత్రి దాకా బాగానే వున్నాడుకదా— ఏమయ్యిందో! నే వెళ్ళి కనుక్కొస్తానాగండి" అంటూ మేడమీదికి వెళ్ళి తిరిగొచ్చేసింది.

"ఏమన్నాడు?" అన్నాడు శేఖర్ ఆత్రంగా

"తనమనస్సు బాగులేదట—" అంది సుశీల. తమ్ముని ప్రవర్తన ఆమెలోకూడా నిరుత్సాహాన్ని నింపింది.

శేఖర్ నిరుత్సాహంగా స్నానపానాదులు గావించుకుని, భోజనంచేసి కాలేజికి వెళ్లిపోయాడు.

* * *

శ్రవణానందంగా — చిలుకవచ్చి—"కిక్—కిక్" అని నాలుగుసార్లు కూసి, టైము నాలుగయ్యిందనిచెప్పి గూట్లోకి వెళ్ళిపోయింది. గడియారం ముళ్ళు మరో పావుగంటతేడా చూపేసరికల్లా ఆనంద్ మేడదిగ వచ్చాడు. సుశీల అతనిరాక గుర్తించి, తన గదిలోంచి యివతలకొస్తూ, "ఎక్కడికిరా" అంది

"అలా పార్కుకి—" అన్నాడు తను క్లుప్తంగా.

"పార్కుకెందుకు? మీబావ వచ్చాక—బీచ్‌కి వెళదాం—ఆయనొచ్చే టైమవనే అయ్యిందిగా" అందామె భయపడుతూ.

"లేదు—నేను వెళ్తున్నాను—వీలుంటే—అటునుంచి బీచికి వస్తాను" అని అతను వెళ్ళిపోయాడు సుశీల అతనిప్రవర్తనలో ఆంతర్యం గ్రహించలేకపోయింది. ఇంతలో శేఖర్‌వచ్చాడు. నస్తూనే ఆనంద్ విషయం అడిగాడు. చెప్పగా విన్నాడు.

"సరెలే—మనస్సులో వున్నది—బయటికి రాకెక్కడికిపోతుంది?" అన్నాడు సాలోచనగా.

"అవును—మనం బీచికి వెళ్దాం—అటునుంచి వీలుంటే వస్తానన్నాడు" అందామె.

* * *

బీచ్‌లో నానాజాతి — సమితిని చూసుకుంటూ నడుస్తున్న ఆనంద్‌కి—శేఖర్ గొంతు వినపడింది. తలతిప్పి చుట్టూ చూశాడు.

"ఆనంద్—ఇక్కడ" అని అరుస్తూ శేఖర్ పరుగునవచ్చాడు. ఆనంద్ అతను వస్తున్నవైపు చూశాడు. చూసి ఉలిక్కిపడ్డాడు. ఈలోగా—శేఖర్‌వచ్చి రావోయ్! నీకోసమే చూస్తున్నాం — అన్నట్టు నీతో వోవిషయం చెప్పాలని పొద్దున్నించి అనుకున్నాను—పొద్దున్న కాఫీలదగ్గర ఏదోతమాషానికి అన్నాను—నువ్వంత బాధపడతావనుకోలేదు—నాదితప్పైతే — మీఅక్కయ్యకూడా నన్ను కేకవేసింది" అన్నాడు నొచ్చుకుంటూ.

ఆనంద్ తలఎత్తి బావగారి ముఖంవంక చూశాడు శేఖర్ కళ్ళల్లో బాధ స్పష్టంగా కనుపించింది. "ఎబ్బె — మీరన్నది తప్పేంలేదు — నాకు ఏదో వేరే విషయాలమీద మనస్సుబావులేదు—అంతే—పదండి" అంటూ—బావగారిని అనుసరించాడు

"ఏరా, యింత ఆలస్యం చేశావు" అంది సుశీల

"ఏంలేదు" అన్నాడు తను ఏమనాలో తెలీక.

ఒక్కక్షణం నిశబ్దం రాజ్యంచేసింది. నిశబ్దాన్ని భరించలేక, భంగంచెయ్యలేక, శేఖర్ తలగోక్కున్నాడు. సుశీలకూడా అదేపనిచేసి, "ఏం ఉషా, యిందాక ఏదో చెపుతున్నావు, అంతలోనే మానేశావు" అంది.

## చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. తళ్లికోట యుద్ధము ఏ సంవత్సరమున జరిగినది ?
2. ఏది మంచి క్రీమ్ మిల్క్ టాఫీ ?

జవాబులు
1. 1565 క్రీ. శ.
2. నైజామ్ క్రీమ్ మిల్క్ టాఫీ

నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.).

NSZ-1312 TG



**తుషార్ వంటింట్లో వుంటే ఇంట్లో అంతా ఆరోగ్యమే**

తన కుటుంబంలోనివారి ఆరోగ్యం వారు తినే ఆహారం పై ఎక్కువగా ఆధారపడుతుందని వివేకి అయిన ప్రతి తల్లికి తెలుసు. వంట చేయుటకు సరైనది తుషార్ - ఎ, డి, విటమినులతో ప్రశస్తి కెక్కిన వనస్పతి అని కూడా ఆమెకు తెలుసు.




**తుషార్**
విటమినులుగల వనస్పతి
ఎ, డి, విటమినులు కలవు
తుంగభద్ర ఇండస్ట్రీస్ లి., కర్నూలు

ASP/TI-9


# హృదయాంతరంగంలో

ఇసకలో ముగ్గులు వేస్తున్న ఉష ఉలిక్కి పడింది కులాసాకా కబుర్లు చెపుతున్న ఆమెకు ఆనంద్ రాక అంతరాయం కలిగించింది. కాని సమాధానం ఏమనిచెప్పాలో తెలీక, తలచిన్నగావూపి, వూర్కుంది

ఉషకన్నా ఎక్కువగా—ఆనంద్‌కి అక్కడ కూర్చోడం అవస్థయ్యింది రాకపోయినా బాగుణ్ను అనుకున్నాడు. కొంచెం అసింటాజరిగి, చేతులురెండూ వెనక్కు ఆనించి, తలఎత్తి నీలాకాశంవంక చూడడం ప్రారంభించాడు.

ఇసకలో గీసిన గీతలన్ని చెరిపి, మళ్ళీగీయటం ప్రారంభించిన ఆమెకు—ఆనంద్ చేతులు కనబడ్డాయి ఎడంచేతికి — రిష్టువాచీ—వాచీపైన చేతికి.. ...

గాయం!!!!

"ఔను—గాయం"—అనుకుందామె మనస్సులో.

ఆనంద్ చేతులు దులుపుకుని లేచి, "మీరు మాట్లాడుకుంటూ వుండండి—నేనాలా వెళ్ళి—బటాణీలూ, గ్రటూ కొనుక్కొస్తాను" అంటూ వెళ్ళిపోయాడు. శేఖర్ భార్యకేసి చూశాడు. ఆమె తలవూపింది అతను లేచినుంచుని, "సుశీల అలా కెరటాలదాకా వెళదాం—వస్తావా—" అన్నాడు. సుశీలలేచి నించుంటూ — "నీకు భయంకద్దా, యిక్కడేకూర్చో—వాడొచ్చేలోగా — మేంవచ్చేస్తాం ఏం?" అని ఉషతోచెప్పి, భర్తతో వెళ్ళిపోయింది.

ఉషభారంగా నిట్టూర్చింది. ఆమె మనస్సు గతాగతాల మధ్య ఉగిసలాడింది. ఇంతలో ఆనంద్ వచ్చి—" ఏరీ, వీళ్ళు" అని మనస్సును ప్రశ్నించుకున్నట్టు అడిగాడు.

"అలా కెరటాలవైపు వెళ్ళారు" అందామె ముక్తసరిగా.

ఆనంద్‌కి ఏంచెయ్యాలో తోచక, అలాగే నిలబడిపోయాడు. ఉష పక్కన యిసుక గుప్పెట్లోకి తీసుకుని, కుప్పగా పోయసాగింది. ఆనంద్ అలా బొమ్మలా నిలబడేవున్నాడు.

"కూర్చోండి—నించోమని ఎవరూ అనలేదు" అందామె

ఆనంద్ ఉలిక్కి పడ్డాడు.

"కూర్చోండి" అందామె. జనాంతికంగా.

ఆనంద్ కూర్చున్నాడు. ఆమె గొంతు సవరించుకుంది

"సుశీలతమ్ముడు, శేఖర్ బావమరిదీ అంటే ఎవరో అనుకున్నాను—మీరన్నమాట! బాగా మారిపోయారు—" అందామె ఆనంద్ నీళ్ళు నమిలాడు. చేతిలో పొట్లంజారి, నేలమీద పడింది.

"అవును" అన్నాడు చిన్నగా

దూరాన్నుంచి, చూస్తున్నశేఖర్, భార్యకేసి చూసి, "చూశావా, వాళ్ళిద్దరికీ ఏదో యిదివరకే పరిచయం వుందన్నమాట"—అన్నాడు. సుశీల తలవూపింది.

"తెల్లారేలోగా, విషయం ఏమిటో కనిపెట్ట లేమంటావా—పద. వెళ్ళి కూర్చుందాం" అంటూ భార్యతో చెప్పాడు. ఇద్దరూకలిసి వాళ్ళవద్దకు వెళ్ళారు. ఆనంద్ తను తెచ్చినవన్నీ అక్కకి ఇచ్చాడు.

మరో కాస్సేపు కబుర్లు చెప్పుకుని, యింటికి బయల్దేరాను

* * *

రాత్రిభోజనా లయ్యాక—ఆనంద్ అక్క దగ్గరకు వెళ్లి—"అక్కా—నాకు మనసేం బావుండలేదు. రేపు వూరెళ్లిపోదా మనుకుంటున్నాను" అన్నాడు. ఆమె కొయ్యబారి పోయింది. ఆమె పథకం భగ్నమయ్యింది అంత పట్టుపట్టి తమ్ముణ్ణి పట్టుపట్టి రప్పిచ్చిన కారణం—నెరవేర కుండానే అతను వెళ్లిపోతున్నాడు ఎలా .... ఏం చెయ్యాలి ...."

"అదేవిట్రా" అందామె ఏవనాలో తెలిక.

"ఏవీలేదు—నా మనస్సు బాగులేదు—నన్ను బాధపెట్టక—మళ్లీ— మళ్లీ వస్తాను" అన్నాడు మళ్లీ రాను—అన్నట్లున్నాయి ఆ ముక్కలు. సుశీలకి ఏంచెయ్యాలో, ఎలా నచ్చచెప్పాలో, ఎందుకు నచ్చచెప్పాలో తోచలేదు.

"ఒరే ! ఆనంద్—అలా కూర్చో—నీతో ఒక సంగతి చెప్పాలి" అంది

ఆనంద్ తలఎత్తి అక్కముఖంవైపు చూసి, తల దించుకుని, సోఫాలో కూర్చున్నాడు ఆమె ప్రారంభించింది

"—ఒరే, ఆనంద్—నాన్నా, అమ్మా—ఎలాగూ లేరు—యిక—నాకు నువ్వు, నీకు నేనూ ఉన్నాం—నీ ఖుష్టం వచ్చినట్టు యిన్నాళ్లూ తిరిగావు నేను కాపరానికి వచ్చిన, అమ్మా నాన్నా పోయిన—యీ ఆరేళ్లలో ఒక్క రోజైనా—నాతో కలసి మాట్లాడే తీరుబడి నీకు దొరకలేదు సరే ! ఆ చదువేదో—చివరికి అయిపోయిందనుకో—కానీ—ఎన్నాళ్లని—నువ్విలా ఉంటావు—అమ్మా, నాన్నా గనక ఉంటే—నిన్నిలా ఉండనిస్తారా—యీపాటికి ఒక ఇంటి వాణ్ణి చెయ్యరూ — వాళ్లు లేరు గనుక—ఆ బాధ్యత నామీద ఉంది నీ పెళ్లి యీ ఏడాదిలోనే చేసెయ్యాలని నేనూ, వారూ నిశ్చయించుకున్నాము —నిన్నదాకా అంత ఆనందంగా, కులాసాగా ఉండి, ఉన్నట్టుండి—యిలా మారిపోయావు వెళ్లిపోతానంటున్నావు—నిన్ను వెళ్లద్దనే హక్కు నాకు లేదు. నీ ఆస్తి నీది, నీ బతుకు, దని హక్కు కూడా నీదే—కానీ, నీ అక్కగా—నేను బతిమాలుతున్నా" అంటూ ఆమె ఆవేశంతో ఆగింది ఆమె కళ్లవెంట జలజల నీళ్లురాలింది

"అక్కా—నిన్ను బాధించను—నన్ను క్షమించు—నన్ను వెళ్లనీ" అనేసి, లేచి చకచకా—తన రూము వైపు వెళ్లిపోయాడు తలుపువార నిలబడి, అక్కా, తమ్ముళ్ల సంభాషణ విన్న శేఖర్—నీరసంగా, నిస్పృహగా నిట్టూర్చి—రూములోకి వెళ్లాడు

* * *

మర్నాడు కాఫీ లయిన వెంటనే ఆనంద్ లేచి "నే నలా బజారువెళ్లి యిప్పుడే వస్తాను" అన్నాడు

"ఆనంద్— కారు తాళాలు టేబులుమీ మన్నాయి. కారు తీసుకెళ్లు" అన్నాడు శేఖర్ భయపడుతూ

ఆనంద్ వెళ్లిన పావుగంటకి ఉష వచ్చింది. ఆమెను చూడగానే — సుశీలకు పంచప్రాణాలు లేచి వచ్చినట్టయింది. "రా—ఉషా— నీ విషయమే అనుకుంటున్నాం" అంటూ కప్పులో కాఫీ పోసి, ఆమెకు అందించింది "థాంక్సు" అన్నాడు శేఖర్ భయగా

కాఫీ లయ్యాక—ముగ్గురూ మేడమీదికి వెళ్లి—కబుర్లు చెప్పుకోడం ఆరంభించారు. కాస్సేపు అయ్యాక—సుశీల అసలు విషయంలోకి వచ్చింది.

ఉష భారంగా నిట్టూర్చింది

"చెప్పనా" అంది

"ఆ చెప్పమనేగా" అన్నారు దంపతులు.

'చెప్తాను—కానీ—మీకు తెలియదని అనుకోను—" అంటూ ఆమె ప్రారంభించింది.

"—ఆ—అన్నట్టు—ముందు కొన్ని ప్రశ్నలు అడుగుతాను" అంది.

"ఇంకా అక్కడే నుంచున్నావేం మొద్దులాగ! కదుల్తావా లేదా?" తమ ఎదుట నుంచున్న బిచ్చగాణ్ణి వల్లభరావు కసిరాడు.

"ఎందుకండీ అంత కోపం! మీరు ఇదివరకే మొదటి లక్ష సంపాదించి రెండో లక్షకోసం తంటాలుపడుతుంటే, నేనుఇప్పుడు ఆ మొదటి లక్ష కూడ బెట్టాలని ప్రయత్నిస్తున్నా అంతేగా తేడా. "బిచ్చగాడు" మర్యాద ఉట్టిపడేలా సమాధానం చెప్పాడు.

విశ్వేశ్వరయ్య, (మద్రాసు)

"అడుగు ఏమిటవి ?" అంది సుశీల. "మీ తమ్ముడు బెజవాడలో కొన్నాళ్లు చదివాడు కదూ"

"ఔను—చాలాకాలం ఆ ఊళ్లోనే ఉన్నాడు"

"ఔను—యూనివర్శిటీ — అతన్ని ఒక సంవత్సరం డిబార్ చేసింది కదూ"

"ఆ — ఔననుకుంటాను" అంది సుశీల ఆలోచిస్తూ

"ఔను—యూనివర్శిటీ — డిబార్ చెయ్యడానికి కారణం నేనే !"

"ఆ ! !" అన్నారు దంపతులు ఆశ్చర్యంతో

"నేను కారణం—అవడానికి కారణం కూడా మీ తమ్ముడే !" అంది ఉష అంటూ కారణం వివరించింది

"ఆ !" అన్నారు దంపతులు ఏవనాలో తెలీక.

"అవును ఆనాటి పోలికలు మీ తమ్ముడిలో అసలు లేవు. అందుకే వెంటనే, గుర్తుపట్టలేక పోయాను" అందామె.

"అంటే—నీలో కూడా పోలికలు లేవన్నమాట—అందుకే మావాడూ గుర్తుపట్టలేదు" అంది సుశీల

"అయి ఉండవచ్చు."

మరో కాస్సేపు మాట్లాడుకున్నాక—"భోజనా లయ్యాక—మా నాన్నగారు మిమ్మల్ని రమ్మన్నారు" అని చెప్పింది

"ఏం ? ఈ సంగతి చెప్పావా ?" అంది సుశీల.

"లేదు ఎవ్వరితోనూ చెప్పలేదు. చెప్పను కూడా" అంటూ ఉష సెలవుతీసుకుని వెళ్లిపోయింది.

"బావుంది మిస్టరీ" అంది సుశీల నిట్టూరుస్తూ

"మనబ్బాయి చేష్టలు—కేశవిధులూ పారాయి—స్—అనుకున్నట్టుగా ఒక్కటీ అవటంలేదు" అన్నాడు శేఖర్ కుర్చీలో నీరసంగా వెనక్కి వాలుతూ.

* * *

భోజనా లయ్యాక, సుశీలా, శేఖర్లు బయల్దేరి ఉష యింటికి వెళ్లారు. ఉష తండ్రి గుమ్మంలోనే ఎదురువచ్చి "అరెరె ! మీరిలా వచ్చారా—వస్తారని చెప్పినా అది వినకుండా మీకోసం వెళ్లింది—ఆనందేడీ" అన్నాడు.

"ఆ—మా యింటికి వెళ్లిందా" అంది సుశీల.

"అవును — వచ్చేస్తుందిలెండి — కూర్చోండి" అన్నాడు ఆయన.


సుశీల భర్తవైపు చూసి, "ఇప్పుడే వస్తాం—ఉషవస్తే—కూర్చుని ఉండమనండి" అని చెప్పి వెనక్కి బయలుదేరి వచ్చారు. కారు దిగి, లోపలకు వెళ్లే సరికల్లా ఎవరూ కనిపించలేదు. మేడ ఎక్కి వెళ్లేసరికి (పెరటి వైపున) ఆనంద్ రూములోంచి అతని గొంతు వినపడుతోంది. భార్యాభర్తలు నెమ్మదిగా పక్కగదిలోకి వెళ్లి నిలబడ్డారు

"అవును " అంది ఆనంద్ గొంతు

". అవును ఆనాడు నేను రౌడీనే, దానికి ఫలితం అనుభవించాను-కాలేజీలో చదివే రోజుల్లో—అల్లరిమూకలు మేపుతూ—వాళ్లచేత అల్లరి చేయిస్తూ, కనపడిన ఆడవాళ్లనంతా ఏడిపిస్తూ—ఆనందిస్తూ - గడిపాను—నిన్నా బాధపెట్టిన మాట నిజమే ! దానికి నువ్వు అందరిలాగ వూరుకోలేదు. ప్రిన్సిపాలుతో రిపోర్టు ఇచ్చావు. కోపంతో ఆనాడు నువ్వెక్కిన రిక్షా బోల్తా కొట్టించాను-దాని ఫలితమే — నుదుట పాపిట దగ్గరున్న మాయని మచ్చ — ఆనాడు సైకిలుమీంచి నేను పడి—తెచ్చుకున్న—మచ్చ యిదిగో యీ చేతిమీద శాశ్వతంగానే ఉంది నిన్నలా చేసినందుకు ఫలింత డిబార్ అయ్యాను సరి—అవన్నీ ఆనాడు అనవసరం గౌరవంగా బతుకుతున్నా మా అక్కా బావలకి—నీకూ — నాలాంటి వాడు వద్దు. నేనీ రాత్రి మెయిల్లో వెళుతున్నాను" అంటూ ఆనంద్ ఆగాడు. ఆయాసంతో రొప్పసాగాడు.

ఉష తేలిగ్గా నవ్వింది.

"అనవసరంగా ఎందుకంత వోరు శోష పెడతారు ? నేను మిమ్మల్ని ఏవీ అనలేదు. గతాన్ని గుర్తు తెచ్చిందే మీరు—మీ రాక ....




శర్ జర్ గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.

బ్లేడు మెత్తగా
జరిగిపోతూ
సుఖంగా, సున్నగా
గడ్డం చేసుకోటానికి
వీలుగా,
వెన్నలాంటి పుష్కలమైన
నురగ నిచ్చే



కేరళ
షేవింగ్ సబ్బు
కడ్డీ లేదా గిన్నె సబ్బు వాడండి



కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్
(కేరళ ప్రభుత్వ పరిశ్రమ)

SISTA'S

# హృదయాంతరంగంలో

విషయం గ్రహించిన శేఖర్-దంపతులు చప్పుడు కాకుండా, మేడ దిగి కారు చేరుకుని, వెళ్లిపోయారు.

వెనువెంటనే ఉషకూడా వెళ్లింది. ఆనంద్ జుట్టు బాధగా రేపుకుని, కుర్చీలో కూలబడ్డాడు.

గడియారం ఠంగున ఒంటిగంట కొట్టింది. శేఖర్, సుశీలా వచ్చారు. సమస్యా పరిష్కారం అయిపోయింది. సుశీలలో నూతన ఉత్సాహం వచ్చింది. తన ఎత్తు ఫలించింది. అంతా సవ్యంగానే జరిగింది

* * *

"అక్కా—యీ రాత్రి మెయిల్లో నేను వెళుతున్నాను" అన్నాడు ఆనంద్.

అక్క మళ్లీ వెనకటి స్థితిలోకి వచ్చింది

"వాళ్లేవాళ్లొస్తే—అడిగేవాడు లేకపోతే—సరి కాళ్లు విరగ్గొడ్తా—వెధవ కూతలు కూస్తే" అంది.

ఆనంద్ హడలిపోయాడు.

"అవును. రాకరాక వచ్చావు. అప్పుడే వెళ్తానంటే—ఉండేందుకుగాను, కాళ్లు విరకొట్టబుద్ధేస్తుంది" అన్నాడు శేఖర్ నవ్వుతూ.

అక్కా, బావల-హాస్యం-ఆనంద్‌కి నచ్చలేదు."

"నిన్నో విషయం అడగాలిరా—అంది నవ్వు కుంటూగానీ కదలడానికి వీల్లేదు" అందామె.

"ఏవిటది ?"

"అదే-నీ పెళ్లి విషయం-అది తేలితే కాని, వెళ్లడానికి వీల్లేదు."

ఆనంద్ బాధగా నవ్వాడు.

"హ్హ—పెళ్లి—అలాటి అదృష్టం నాలాటి వాడికి, నన్ను కట్టుకునే అదృష్టం మరొక అమాయకురాలికి—వద్దు" అన్నాడు.

"ఏడిశావ్. నీకెందుకు—నేను హో సంబంధం చూశాను—నువ్వు ఒప్పుకోవాలి."

"బావుంది" అన్నా డతను.

"అదే-బావుంటుందనే గదా, చెప్పేది, మన ఉష లేదూ—ఆ అమ్మాయిని రా—వాళ్ల నాన్న—ఆపిల్ల ఒప్పుకున్నారు" అందామె.

ఆనంద్ ఉలిక్కిపడ్డాడు.

"అవునోయ్ ! నిజం" అన్నాడు శేఖర్.

"నువ్వు నిజంగా అడిగావా—అడిగితే నవ్వులపాలై ఉందువు" అన్నాడు నిస్పృహగా

"ఛీ—నిజంగా అడిగాను—అన్నీ చెప్పింది. నీ కభ్యంతరం లేకపోతే-తనకు యిష్టమే అని చెప్పింది." అంది సుశీల తమ్ముని భుజంమీద చేయి వేస్తూ.

"అవునోయ్ !" అన్నాడు శేఖర్ లయగా.

"నిజంగానా !" అన్నాడు ఆనంద్ ఆశ్చర్యంగా.

"అవునురా—ఆపిల్ల హృదయం ఎంత మంచి దనుకుంటున్నావు-ఎంతటి హాలాహల్నాన్నయినామింగి చిరునవ్వు నవ్వుతుంది."

"అవును" అన్నాడు శేఖర్.

"అవును. హృదయాంతరంగాల్లో ఉండేవి గ్రహించడం కష్టం అనుకున్నాడు ఆనంద్.

"మాట్లాడవేం" అన్నారు దంపతులు.

ఏం మాట్లాడగలడు ?

★